హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించుకోవాలి

- డిప్యూటీ డీఎం హెచ్‌వో వెంకట్‌దాసు

నాగర్ కర్నూల్‌టౌన్, జూన్ 21: గర్భిణులు హెల్ప్ డెస్క్ సేవలు వినియోగించుకోవాలని ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖా ధికారి డాక్టర్ వెంకట్‌దాసు అన్నారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ దవాఖానలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ద్వారా నిర్వహిస్తున్న పీపీ యూనిట్ ద్వారా గర్భిణులు, నవజాత శిశువులు, చిన్నారులకు అందిస్తున్న వైద్య సేవలను, సిబ్బంది పనితీరును శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. చిన్నారులకు ఇస్తున్న సార్వత్రికల టీకాల పంపిణీ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించారు. ముఖ్యంగా ప్రభుత్వాదవాఖానలో పుట్టిన ప్రతి శిశువుకు 24 గంటల్లోపు తప్పనిసరిగ్గా బీసీజీ, హైపటైటిస్ బి పోలియో వ్యాక్సిన్‌లను అందించాలని సిబ్బందికి సూచించారు. వ్యాక్సిన్ నిల్వ చేస్తున్న తీరును శితలీకరణ గురించి

పీపీ యూనిట్ సేవలను తనిఖీచేస్తున్న ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

వైద్యాధికారి సంతోష్ వివరించారు. హెల్ప్ డెస్క్ సేవలకు 9014932408 నంబర్‌కు సంప్రదించాలన్నారు. వైద్యాధికారి సంతోష్ అభిరామ్, పర్యవేక్షకులు మరియమ్మ, వనిత, ఆరోగ్య కార్యకర్తలు నర్సింగమ్మ, కల్పన, సునిత, ఆశాకార్యకర్తలు ఉన్నారు.

కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ

బిజినేపల్లి, జూన్ 21: స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా కమ్యూనిటీ శానిటేషన్ కాంప్లెక్స్ నిర్మాణానికి మండలంలోని వడ్డెమాన్‌లో శనేశ్వరాలయ ప్రాంగణంలో శనివారం అదనపు డీఆర్‌డీఏ రాజేశ్వరి భూమిపూజ చేశారు. స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా రూ. 2లక్షల 10 వేలు, గ్రామ పంచాయతీ ద్వారా 90వేల చొప్పున మొత్తం రూ. 3లక్షలతో కాంప్లెక్స్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. రాజేశ్‌కుమార్, ఎంపీడీవో ఖతాలప్ప, రామ్మోహన్‌రెడ్డి, మల్లికార్జున్, రాజు, దేవదాస్, గోపాల్‌రెడ్డి ఉన్నారు.

భూమిపూజ చేస్తున్న అదనపు డీఆర్‌డీఏ రాజేశ్వరి

ఆర్టీసీలో ప్రయాణం సురక్షితం..

కల్వకుర్తి రూరల్, జూన్ 21: ఆర్టీసీ బస్సులలో ప్రయాణం సురక్షితమని, ప్రయాణికులు ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా బస్సులలో ప్రయాణించాలని డీఎం సుభాషిణి పేర్కొన్నారు. శనివారం కల్వకుర్తి డిపోలో మధ్యాహ్నం 12గంటల నుంచి 1 గంటల వరకు డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రయాణికులు, వ్యాపారులు, ఉద్యోగులు నుంచి పలు సలహాలు, సూచనలు స్వీకరించారు. కల్వకుర్తి ఆర్టీసీ డిపో ద్వారా ప్రయాణికులకు మెరుగైన సేవలు అందిస్తామని, డిపో అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు తదితరులు ఉన్నారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Kayithi Jaipal Reddy S/o Kayithi Laxma Reddy, aged 50 years, Occ: Business R/o H.No.2-97, Peddapur Village, Veldanda Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house plot No.29 (137 Sq.yards) 30 (100 Sq.yards) 41 (52 Sq.yards) total 289 Sq.yards, in Sy.Nos.276/1, 276/1/AA, 276/1/A, situated within the limits of Peddapur Village, Veldanda Mandal, Nagarkurnool Dist., jointly **bounded by: East:** Colony road, **West:** Kuppagandla Road, **North:** Plot No.28, **South:** Plot Nos. 31 & 40.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Zareena W/o Md. Shabbir Ali, aged 42 years, Occ: House hold R/o H.No.22-84/1, near Gandhi Park, Nagarkurnool Town & Dist., **Applicant / Borrower / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house plot No.78 in Sy.No.8/1 total extent 190 Sq.yards, situated within the limits of Uyyalawada Village, Nagarkurnool Mandal & Dist., **bounded by: East:** 15 ft Road, **West:** Thirumalapuram to Uyyalawada road, **North:** Plot No.77, **South:** Open place of Sumathamma.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Surya Jagadeesh S/o Baliaiah, aged 34 years, Occ: Driver R/o H.no.1-46, Chowtapally Village, Achampet Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** Surya Radha W/o Surya Jagadeesh, aged 27 years, Occ: House hold R/o H.No.1-46, Chowtapally Village, Achampet Mandal, Nagarkurnool Dist., **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.1-46/2 extent 222 Sq. yards, RCC roof plinth area 358.75 Sq.fts., Situated within the limits of Chowtapally Village, Achamet Mandal, Nagarkurnool Dist. **bounded by: East:** Road, **West:** Road, **North:** Land of others, **South:** Open place of Panuganti Krishnaiah.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Vasoju Suresh Chary S/o Balaiah Chary, aged 47 years, Occ: Business, R/o H.no.11-284, Nagarkurnool Village & Mandal, Nagarkurnool Dist., **Applicant / Borrower,** V. Sumalatha W/o Suresh Chary, aged 39 years, Occ: House hold R/o H.no.11-284, Nagarkurnool Village & Mandal, Nagarkurnool Dist., **Co-applicant / Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియజేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, నాగర్‌కర్నూల్ బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
All that the part & parcel of residential house No.5-50/1/A total extent 45 Sq.yards., wood roof plionth area 132 Sq.fts., middle of the property situated within the limits of Kalwakurthy Municipality, Nagarkurnool Dist., **bounded by: East:** Share of Sadika Begum H.No.5-50/1/A, **West:** Share of Sabera Begum H.No.5-5/1/A, **North:** House of Ahmed Bee, **South:** Sheri.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం

- కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్
- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం

నాగర్‌కర్నూల్/ కల్వకుర్తిరూరల్/ తిమ్మాజిపేట/ ఉప్పునుంతల, అచ్చంపేట,రూరల్, టౌన్/బిజినేపల్లి/వంగూరు/ తాడూరు/కోడేరు/పెద్దకొత్తపల్లి /కొల్లాపూర్ రూరల్/ అమ్రాబాద్/ వెల్దండ/ ఊర్కొండ, జూన్ 21: యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యపడుతుందని, ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. శనివారం అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ ఆవరణలో కలెక్టర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్, ఎస్పీ ప్రజలతో కలిసి యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యోగా అనేది కేవలం శారీరక వ్యాయామం కాదని, ఇది మనస్సు, శరీరం, ఆత్మల మధ్య సమన్వయాన్ని సాధించే ఒక ప్రాచీన పద్ధతి అన్నారు. అలాగే ప్రపంచ యోగా డే సందర్భంగా జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయాధికారులు యోగాసనాలు వేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ప్రధాన న్యాయాధికారి రమాకాంత్ హాజరై ఉద్యోగులతో కలిసి యోగాలో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ అమరేందర్, దేవసహాయం, న్యాయ కార్యదర్శి నసీం సుల్తానా, వెంకట్ రాం, కుమారి పాల్గొన్నారు. అదేవిధంగా కల్వకుర్తి పట్టణంలోని కోర్టు ఆవరణలో సివిల్ కోర్టు న్యాయమూర్తులు శ్రీదేవి, కావ్య, ప్రభుత్వ దవాఖాన సూపరింటెండెంట్ వైద్యులు శివరాం వైద్య సిబ్బంది యోగాసనాలు వేశారు. అలాగే



ఊర్కొండలో..

తిమ్మాజిపేట మండలంలోని వివిధ పాఠశాలలో విద్యార్థులు, ఉపాధ్యాయులు యోగా ఆసనాలు వేశారు. ఎంఈవో, జీహెచ్ఎం సత్యనారాణశెట్టి, పీఈటీలు విద్యార్థులతో యోగా ఆసనాలను వేయించారు. అలాగే ఉప్పునుంతల మండలంలోని యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు వక్తలు మాట్లాడారు.. యోగా తో శారీరక, మానసిక ఉల్లాసానికి ప్రశాంతతను అందిస్తుందన్నారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలోని వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయం ఆవరణలోపలు స్వచ్ఛంద సంస్థలు యోగా గురువు భిక్షమయ్య గురూజీ చిత్రపటానికి పూలమాల వేసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రామస్వామి గురూజీ మాట్లాడుతూ.. యోగా చేయడంతో కరోనా లాంటి మహమ్మారి నుంచి సంరక్షింపబడుతామన్నారు. బిజినేపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. అదేవిధంగా అచ్చంపేట పట్టణంలోని ఉమ్మాపూర్ అమృత సరోవరం చెరువు వద్ద ఎంపీడీవో బ్రహ్మచారి ఉపాధికూలీలో కలిసి యోగా ఆసనాలు చేశారు. అలాగే తాడూరు మండల కేంద్రంలోని కస్తుర్బా బాలికల వసతి గృహంతో యోగాను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సైతం యోగా చేశారు. కోడేరు మండలంలోని ఎత్తం గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవం సందర్భంగా విద్యార్థులచే ఉపాధ్యాయులు యోగా ఆసనాలు చేయించారు. అలాగే పెద్దకొత్తపల్లి మండలంలోని ఆయా గ్రామాల్లో ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో యోగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ రఘుపతి రెడ్డి ఉన్నారు. ఊర్కొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో యోగా దినోత్సవం సందర్భంగా పాఠశాల పీఈటీ జగన్ విద్యార్థులకు యోగాతో కలిగే ప్రయోజనాలను వివరించారు. అదేవిధంగా కొల్లాపూర్ పట్టణంలోని పతాంజలి యోగా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి జూపల్లి విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యోగాతో మానసిక ఒత్తిడి, శారీరక రుగ్మతులను అధిగమించవచ్చున్నారు. జిల్లా యోగా సమితి అధ్యక్షుడు అర్జున్‌గౌడ్, ఉపాధ్యాయులు రాంచందర్ రావు, మల్లికార్జున్ యాదవ్ పాల్గొన్నారు. అదేవిధంగా అచ్చంపేట నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలో యోగా దినోత్సవాన్ని నిర్వించారు. పట్టణంలోని వాకర్స్క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక స్టేడియంలో యోగా మాస్టర్ వేణుగోపాల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. అదేవిధంగా అచ్చంపేట కు చెందిన అంగన్‌వాడీ టీచర్ డోకూరు కవితవెంకట్‌రెడ్డి నీటిపై తేలియాడుతూ యోగాసనాలు వేశారు. అలాగే శ్రీసాయి ధ్యాన మందిరం పిరమిడ్ కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ మాట్లాడుతూ.. యోగాతో శారీరక, మానసికోల్లాసానిస్తుందన్నారు. నిర్వహించారు. గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ రాజేందర్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసులు పాల్గొన్నారు. అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో యోగాను పురస్కరించుకుని ఘనంగా నిర్వహించారు. పదరలో రాయలగండి కేజీబీవీలో ఎంపీడీవో వెంకటయ్య ఆధ్వర్యంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు యోగా సనాలను వేశారు. అమ్రాబాద్ పాఠశాలలు, కళాశాలలో యోగా దినోత్సవ కార్యక్రమాలు చేపట్టారు. యోగాతో దృష్టి, ఏకాగ్రత మెరుగుపడతాయని కొత్రి పల్లెదవాఖాన వైద్యాధికారి డాక్టర్ నవీన్ అన్నారు. మండలంలోని కొత్రిలో పల్లెదవాఖాన వద్ద అంగనవాడీ టీచర్లతో కలిసి యోగా నిర్వహించారు.

కలెక్టరేట్‌లో యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్

కొల్లాపూర్: యోగా ఆసనాలు వేస్తున్న మంత్రి జూపల్లి

గ్రామాల అభివృద్ధిలో లక్ష్యాలను సాధించాలి: కలెక్టర్

నాగర్‌కర్నూల్, జూన్ 21: గ్రామీణ అభివృద్ధిలో లక్ష్యాలను సాధిస్తూ స్వచ్ఛ భారత్ మిషన్ ద్వారా చేపట్టిన వివిధ పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి ఉండేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్ బదావత్ సంతోష అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం జెడ్పీ సమావేశంలో వివిధ పనుల పురోగతిపై ఎంపీడీవోలు, ఎంపీవోలు, ఏపీవోలు, అదనపు కలెక్టర్ దేవసహాయంతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. గ్రామ పంచాయతీల సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధిస్తూ గ్రామ పంచాయతీలో పరిశుభ్రత, పచ్చదనంతోపాటు స్వచ్ఛ సర్వేక్షణ్ లక్ష్యాలను అధిరోహించి, గ్రామీణ ప్రాంతాలను మరింత అభివృద్ధికి కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలోని 461 పంచాయతీల్లో స్వచ్ఛభారత్ మిషన్ ద్వారా చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత, తాగునీరు ఆరోగ్యం తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి తగిన విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. డిప్యూటీ సీఈవో గోపాల్‌నాయక్, డీఆర్‌డీఏ పీడీ చిన్న ఓబులేసు, డీపీవో రామ్మోహన్‌రావు, అదనపు పీడీ రాజేశ్వరి పాల్గొన్నారు.

అచ్చంపేట: ర్యాలీ నిర్వహిస్తున్న స్థానికులు

నాగర్‌కర్నూల్: యోగాసనంలో న్యాయాధికారులు

తిమ్మాజిపేట: ఆసనాలు వేస్తున్న విద్యార్థులు

కల్వకుర్తి కోర్టు ఆవరణలో

నోట్ పుస్తకాల పంపిణీ

తిమ్మాజిపేట, జూన్ 21: విద్యా స్వేచ్ఛ ఫౌండేషన్, యువ జాగృతి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం మండలంలోని ఆవంచ గ్రామ ప్రాథమిక పాఠశాలలో కేంద్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పెన్సిళ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంఈవో సత్యనారాయణశెట్టి, ఫౌండేషన్ చైర్మన్ వాసుదేవరావు, జోసఫ్‌రెడ్డి, హెచ్ఎం ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి పేదలకు వరం..

వెల్దండ, జూన్ 21: సీఎం సహాయనిది పథకం పేదల పాలిట వరమని కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ అన్నారు. మండలంలోని పెద్దాపూర్ పంచాయతీకి చెందిన చరణ్ జిత్ దవాఖాన ఖర్చుల కోసం సీఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్నారు. సీఎం సహాయనిధి నుంచి మంజూరైన రూ.90 వేల చెక్కు శనివారం పెద్దాపూర్‌లో కుటుంబ సభ్యులకు అందజేశారు. నాయకులు లక్ష్మారెడ్డి, ఆంజనేయులు, శ్రీను, విజేందర్ రెడ్డి, తిరుపతి నాయక్ పాల్గొన్నారు.

కస్తూర్బాలో పాము కలకలం

బిజినేపల్లి, జూన్ 21: మండలానికి సమీపంలోని కస్తూర్బా పాఠశాల మొదటి అంతస్తులో శనివారం నాగుపాము కనిపించి కలకలం రేపింది. దీంతో విద్యార్థులు భయభ్రాంతులకు గురయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. వెంటనే స్పందించిన సిబ్బంది స్నేక్ స్కాచర్ వంశీని పిలిపించి పాముని బంధించినట్లు తెలిపారు. అనంతరం అడవిలో వదిలిపెట్టినట్లు తెలిపారు. దీంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఊపిరి పీల్చుకున్నారు.

మద్యం తాగి వాహనాలు నడుపొద్దు

వెల్దండ, జూన్ 21: మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టరిత్యా చర్యలు తప్పవని ఎస్సై కురుమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ వద్ద హైదరాబాద్–శ్రీశైలం జాతీయ రహదారిపై వాహనాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ద్విచక్రవాహనాలతో పాటు ఇతర వాహనాలను నిలిపి పత్రాలను పరిశీలించారు. డ్రంకెన్ డ్రైవ్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శ్యాం, నవీన్, శ్రీను ఉన్నారు.

ప్రభుత్వం ఆదుకోవాలి

వంగూరు, జూన్ 21: చార కొండ మండలం శిరుసనగండ్ల గుట్ట వద్ద పేదల ఇండ్లను కూల్చి ప్రభుత్వం వారిని రోడ్డున పడేసిందని బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి వేనేపల్లి గణేశ్‌రావు శనివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నో ఏండ్లుగా ఇండ్లు నిర్మించుకుని నివాసం ఉంటున్న పేదల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం కనికరం లేకుండా పాలన సాగిస్తుందని ఆయన మండిపడ్డారు. ఇండ్లు కోల్పోయిన బాధిత కుటుంబాలకు మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, జైపాల్‌యాదవ్ ఆర్థికంగా అండగా ఉంటామని ప్రకటించి వారిలో మనోధైర్యం నింపారన్నారు. ప్రభుత్వం ఇండ్లను కూలగొట్టి రోడ్డు పాలు చేయడం కాదు, వారికి రూ.50లక్షలు ఇచ్చి ఆదుకోవాలన్నారు.

విద్యార్థుల సంఖ్యను పెంచాలి

లింగాల, జూన్ 21 : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాధికారి బసీర్‌అహ్మద్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తకుంటపల్లి, అవుసలికుంట పాఠశాలలను సందర్శించి మధ్యాహ్న భోజనం, విద్యార్థుల హాజరు శాతాన్ని పరిశీలించారు.

అధికారుల సూచనలతో అధిక దిగుబడి

లింగాల, జూన్ 21 : పత్తి పంటలో ఆశించిన దిగుబడి సాధించాలంటే వ్యవసాయాధికారుల సలహాలు సూచనలు పాటించాలని మండల వ్యవసాయాధికారి అనిల్ అన్నారు. శనివారం మండలంలోని సూరాపూల్ గ్రామ శివారులో సాగు చేసిన పత్తి పంటను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఏఈవో భరత్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

అవార్డు అందుకున్న శేఖర్‌చౌహాన్

కల్వకుర్తి రూరల్, జూన్ 21: జిల్లా కేంద్రంలో రంజేఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో అందించిన మట్టి మాణిక్యాలు అవార్డు నుకల్వకుర్తి పట్టణానికి చెందిన ఎల్ శేఖర్ చౌహాన్ అందుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపీ మల్లు రవి, సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణతోహాజరై అవార్డునుఅందించారు శేఖర్‌చౌహాన్‌కు తెలంగాణ ఉద్యమగాయకుడు అవార్డును అందించి భినందించారు.

గొప్ప మహనీయుడు జయశంకర్‌సార్

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రిన్సిపాల్, లెక్చరర్స్

కల్వకుర్తి రూరల్, జూన్ 21: యావత్ తెలంగాణ ప్రజానీకం గర్వించే గొప్ప మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని వైఆర్ఎం కళాశాల ప్రిన్సిపాల్ సదానందం గౌడ్ అన్నారు. శనివారం పట్టణంలోని వైఆర్ఎం కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్‌సార్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జయశంకర్‌సార్ తెలంగాణ రాష్ట్ర సాధనకు చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో లెక్చరర్లు తదితరులు ఉన్నారు.

వంగూరులో

వంగూరు, జూన్ 21: ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని శనివారం మండలంలోని ఉప్పల్‌పహాడ్‌లో మండల బీఆర్ఎస్ నేత, కస్తూరి ఫౌండేషన్ సభ్యులు కంకణాల నర్సిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, చిన్నారులతో కలిసి జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తిరుగులేని పోరాటం చేసిన గొప్ప నేత ప్రొఫెసర్ జయశంకర్ సార్ అని గుర్తుచేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, చిన్నారులు పాల్గొన్నారు.

త్వరలో రోడ్డు విస్తరణ పనులు

పనులపై మాట్లాడుతున్న డీఈ చెన్నయ్య

అమ్రాబాద్, జూన్ 21 : మండల కేంద్రంలో అతి త్వరలో రోడ్డు విస్తరణ పనులు ప్రారంభమవుతాయని పంచాయతీరాజ్ శాఖ డీఈ చెన్నయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో రోడ్లను ఆయన పరిశీలించి ఎమ్మెల్యే వంశీకృష్ణ కృషితో రోడ్డు విస్తరణ పనులు నిర్వహిస్తామని, ఇందుకు వ్యాపారులు, గ్రామస్తులు సహకరించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో పంచాయతీరాజ్ శాఖ ఏఈ రుక్మాన్‌గద, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ వెంకటయ్య, రోడ్డు కాంట్రాక్టర్స్ హేమంత్, రాజేశ్‌రెడ్డి, వ్యాపారవేత్తలు, గ్రామస్తులు పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

సబ్సిడీపై రైతులకు స్ప్రింక్లర్ల పంపిణీ

ఉప్పునుంతల, జూన్ 21: మండలంలోని కంసానిపల్లి, పెద్దాపూర్, మర్రిపల్లి, పెనిమిళ్ల గ్రామాల్లో రైతులకు 75శాతం సబ్సిడీపై 31 స్ప్రింక్లర్ల సెట్లను ఉద్యాన వనశాఖ అధికారి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతుల ప్రయోజనాల దృష్ట్యా 75 శాతం సబ్సిడీపై రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు రేణయ్య, శేఖర్‌రెడ్డి, రామకృష్ణ,మహేశ్, భీమయ్య, ఆంజనేయులు, శ్రీనివాసులు, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల రిలే దీక్షలను జయప్రదం చేయాలి..

కొల్లాపూర్, జూన్ 21: పట్టణంలో 25న జర్నలిస్టుల ఇండ్ల స్థలాల సాధనకు నిర్వహిస్తున్న రిలే నిరహార దీక్షలను జయప్రదం చేయాలని డీడబ్ల్యూజేఎఫ్ నియోజకవర్గ కన్వీనర్ మద్దిలేటి పిలుపునిచ్చారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్